




హోమ్
ప్రపంచం
జాతీయం
రాష్ట్రీయం
జిల్లాలు
స్పోర్ట్స్
సినిమా
ప్రవాస భారతం
గ్యాలరీ
అభిప్రాయం
బిజినెస్
ఫ్యామిలీ
విద్య
బుల్లితెర
ఆదివారం
వాతావరణం
పుడమితల్లి
వ్యవ'సాయం'
కార్టూన్
బ్లాగ్స్
సండే క్లాసిఫైడ్స్
పెళ్ళిచూపులు
ఈ - పేపర్




హోమ్ > వివరాలు

# లండన్‌లో సీపీ బ్రౌన్ సమాధి పునర్‌నిర్మాణం




లండన్: తెలుగు భాష పునరుత్తేజానికి విశేషమైన కృషి జరిపిన సీపీ బ్రౌన్ జ్ఞాపకాలను పదిలపరిచేందుకు లండన్ తెలుగు సంఘం (తాల్) నడుంబిగించింది. కెన్సల్ గ్రీన్‌లో ఉన్న ఆయన సమాధి పునర్‌నిర్మాణానికి ఆదివారం నాడు చర్యలు చేపట్టింది.

లండన్‌లో నివసిస్తున్న ప్రముఖ తెలుగు సాహితీవేత్త డాక్టర్ గూటాల కృష్ణమూర్తి బ్రౌన్ సమాధిని పునర్‌నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన రాష్ట్ర హిందీ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ. గోపాలకృష్ణ, డాక్టర్ రాధ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.


డాక్టర్ గూటాల కృష్ణమూర్తి

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గూటాల కృష్ణమూర్తి మాట్లాడుతూ తాళపత్ర గ్రంథాలలో నిక్షిప్తమయిన ప్రాచీన తెలుగుభాషను ప్రచురణరూపంలోకి తేవడంతోపాటు తెలుగు-ఆంగ్లం నిఘంటువు రూపొందించిన ఘనత బ్రౌన్‌కి దక్కిందన్నారు.

లండన్‌లో బ్రౌన్ సమాధిని పునర్‌నిర్మించడానికి ముందుకు వచ్చిన లండన్ తెలుగు సంఘాన్ని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తాల్ అధ్యక్షులు డాక్టర్‌దాసోజు రాములు, ఉపాధ్యక్షులు చదలవాడ మహే ష్‌కుమార్, కార్యదర్శి సూర్య కందూరి, ట్రస్టీ బోయల్ల రామానాయుడుతో పాటు కార్యవర్గ సభ్యులు కోట మల్లేష్, పగడాల సత్యేందర్, నోముల అనిత, వింజమూరి రాగసుధ, పసునూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Back to Listing Page

(0) Comments so far




### కామెంట్స్

Post Your Comments:

Submit


Entire Contents © 2008 Sakshi